Reg. No. M. 3152.

13-5-49 శుక్రవారము

# జమీన్ రైతు

'THE ZAMIN RYOT' An Andhra National Kisan Weekly, Nellore.

సంపుటి 20 | సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక 18

## లోకాభిరామాయణం

— దుండి జగన్నాధం —

కామన్వెల్తులో ఇండియా కలయికకు గణపతి ఉరిశిక్ష నిర్వహణంగా జరిగింది. కొలంబో, ఢిల్లీ, బ్రతుకు దుర్భరమై, కడుపుమంట చెల్లి, గ్రక్కుతే, అమ్మలచేత చిత్రవధలు. ఉరిశిక్షలు భారతీయులకు బహుమానములు.

మలయాలో గణపతి 'వధ'కు తుల్యమైన కృత్యం ఒకటే స్మరణకు వస్తున్నది. భగత్ సింగ్ 'హత్య' గాంధీజీ అక్షరాలా అహింసావాది గనక భగవత్ సింగుకు పక్షంగా వైస్రాయి వద్ద వాదించలేకపోయినాడు. కాని ప్రజల ఆవేదనను వైస్రాయికి నివేదించి, భగత్సింగును రక్షించవలసిందని అర్ధించారు. ఈ సందు కనిపెట్టి, నేర్పరియైన ఇర్విన్ ప్రభువు (అతడే వైస్రాయి) వల్లిగా భగత్ సింగు, రాజగురు, సుఖదేవులను ముగ్గురిని ఉరితీయించి, కాంగ్రెసుతో ఒడంబడికను ఖాయం చేయించుకున్నాడు. భగత్ సింగ్ మరణంవల్ల గాంధీ-ఇర్విన్ ఒడంబడిక కరాచీ కాంగ్రెసులో ఆమోదం పొందదని సగం-ముప్పాతికమంది అనేవారు. నెహ్రూ నిప్పులుగ్రక్కినాడు. బోస్ హుంకరించారు. 'ఈ మూడుశవములు మనకూ, బ్రిటిష్ ప్రభుత్వానికీ మధ్య వున్నవిగదా!' అని జవహర్‌లాల్ పత్రికా ముఖంగా వెల్లడించారు. నౌజవాన్ భారత్ సంఘీయులలో అగ్రేసరులు కొందరు గాంధీకి నల్లటిపుష్పం అందించారు. దానిని అందుకొని మహాత్ముడు మందహాసం చేశారు. చివరకు బోస్, నెహ్రూల విరోధం కూడా అంతరించి, కరాచీ కాంగ్రెసులో ఏకగ్రీవంగా ఒడంబడికను ఆమోదించారు.

భగత్సింగు విషయంలో వుండిన అహింసా మూర్తి సాంప్రదాయం కూడాలేదు. ఇండియా ప్రభుత్వం, ఇండియా ప్రజ, అంతా ఏకకంఠంతో గణపతిని రక్షించవలసిందని కోరినప్పటికీ, దానిని ఎవరూ ఖాతరుచేయలేదు. మలయాలో తేయాకు, రబ్బర్ ఎస్టేట్ల ఖామందులు రాజ్యమేలుతున్నారు. వారికే నెట్లర్లు గా పోలీసు జబర్దస్తీ అధికార్లు. వారు చెప్పిందే అక్కడ 'వేదం' గణపతి దోషి అని వారు తీర్మానించారు గనక, గణపతి నేరస్థుడు. అతడు నిరపరాధి అని చెప్పడానికి మనమెవరం? మలయాలో ఎస్టేట్ ఏజంటు పరిపాలకుడు.

ఐతే నేర్పరియైన బ్రిటిష్ ప్రభుత్వం, గణపతి 'వధ'ద్వారా ఇండియా కామన్వెల్తు చేరిక జరిగిన సంప్రథమంలోనే ఇట్టి అశుభం జరగడానికి ఎందుకు అంగీకరించింది, అనే అనుమానంకూడా చాలమందికి కలిగింది. భగత్ సింగ్ విషయంలో, అప్పటి సివిల్ సర్వీసు శ్వేతముఖుల గుంపు ఎదురుతిరిగి వైస్రాయిని బెదిరించారు. భగత్ సింగును రక్షిస్తే, తామంతా ఏకసంఘంగా రాజీనామాలిచ్చి పోతామన్నారు. అంతకుపూర్వం, జలియన్‌వాలా బాగ్ హంతకుడైన డయ్యర్ తొలగిపోతే కల్నల్ గార్ అని ఆ ముఖములోని వారే అప్పటి వైస్రాయిని బెదిరించారు. ఇంకా యింకేమంటే, గాంధీమాయాం కాంగ్రెసులో రాకముందు, ఆంగ్లో-యిండియన్ దొరలంతా కలిసి వైస్రాయిని ఆమాంతం ఎత్తుకపోతున్నారు. కాంగ్రెసుకు అతడు లొంగిపోతే. కీ. శే. రైట్ ఆనరబుల్ శాస్త్రి గారు అప్పుడప్పుడూ ఈ విషయం ప్రస్తావించేవారు. అట్లే, గణపతిని, రక్షిస్తే, మలయాలో ఇక మేం వచ్చినట్లే, నని, బ్రిటిష్ ప్రతిష్ఠ అంతటా నాశనమేనని మలయాలోని ఎస్టేట్ ఏజంట్లు ఘూంకాములు చేసివుంటారు. అంతటా మన గణపతికి ముక్తికలిగింది! మనం అతనికి విముక్తికోరినాము. వాస్తవంగా అతనికి ముక్తిలభించింది!

ఇందులో నాకేమీ వింత విషయం గోచరించడంలేదు. సోషలిస్టు బర్మాలో, మననాటుకోట్ ధనపతుల వద్దనుంచి పొలమును పెరుపటించి, కష్టించే రైతుకు ఇప్పించే పద్ధతిని నిరోధించడానికి ఇండియా సర్కార్, కాంగ్రెసు అధ్యక్షుడు సిద్ధం కాలేదా? బర్మారైతు కంటె ఇండియా ధనపతి భారత ప్రభుత్వంవారికి కాంగ్రెసు పెత్తందార్లకూ ఇష్టుడుకాగా, ఆఫ్రికాలో భారతీయుడైన కూలివానికంటె, బ్రిటిష్ ఎస్టేట్ ఖామందు బ్రిటిష్ ప్రభుత్వానికి ఎక్కువ ఇష్టుడు కాదా? ఉభయులకూ సంఘర్షణ వచ్చినప్పుడు, ఇష్టులైనవారి పట్టు గట్టిదైన నెగ్గిపోతుంది. ఆ తర్వాత ఎవరెన్ని విమర్శలు చేస్తే ఏమి? సంతాపసభలకు లెక్క-వుండదుగదా!

ఇదంతా ఇలా వుంచండి. కామన్వెల్తులో ఇండియా చేరినందువల్ల మనకు లభించిన ప్రమాదముల సంఖ్య వెల్లడి ఐనది. అంత వరకు బాగానే వుంది. కాని ఇండియాకు కామన్ వెల్తువల్ల రాగల ప్రయోజనములకు, అసలా బంధములోని పరమరహస్యమును తానేమీ ఎరగనట్లు కాంగ్రెసు అధ్యక్షుడు ప్రకటించడంలోగల అంతర్యమేమిటో బోధపడడంలేదు. ఆయనకు తెలియని విషయములు సామాన్యులకు అసలు తెలుస్తవా? కాంగ్రెసు సంస్థ, కాంగ్రెసు సర్కార్‌వారికి మధ్యగల అభేదభావం అంత సొంపుగా వున్నదని మనం ఊహించుకోవలెనా? రాష్ట్రములగాలి కేంద్రమునకు సోకినదా?

★

బెర్లిన్ (జర్మని)లో ధగ్ధనమండే అగ్రరాజ్యాల 'కెరుపుమంటలు' చల్లారబోతున్నవని వినికిడి. తాత్కాలికంగా, అక్కడ దారుణమైన పరిస్థితిని ఉపశమింపజేసేనిమిత్తం, ఆమెరికా-రష్యాదేశాల ప్రతినిధులు కలిసి చర్చలు సాగించినారు. ఈ సంప్రదింపులుఫలిస్తే, బెర్లిన్ విభాగంలోకి విమానాలద్వారా ఆహారం సప్లయి చేయవలసిన పనివుండదు. సోవియట్ బెర్లిన్ లోని అధికార్లు కల్పించిన దారిలోని అటంకములు తొలగిపోగలవు.

ప్రపంచంలో సర్వత్రా అగ్రరాజ్యముల రాటములకు రంటికి ఉప్పులో నిప్పుగావుండగా, బెర్లిన్‌లోమాత్రం తిగాదాను పరిష్కరించుకో దానికి కారణం ఏమైవుంటుంది?

ఉభయ పక్షాలు యుద్ధానికి సిద్ధంగాలేవు. అందులో ప్రస్తుతం సోవియట్ రష్యా అమెరికాపై 'శాంతియుద్ధం' సాగిస్తున్నది. అందుచేత తన శాంతికాంక్షత్వమును రుజువుచేసుకునే నిమిత్తం, బెర్లిన్‌లో దారి అటంకాలను రష్యా తొలగించివేస్తున్నది.

ఉభయపక్షాలకు లభించిన ఈ బెర్లిన్ -విరామం రాబోవు యుద్ధసన్నాహాలకు బహుబాగా తోడ్పడగలదని పెత్తనదార్లు ఉభయపక్షాలా ఆశిస్తున్నారని విమర్శకుల భావన.

★

—కోరవ రంగ రెడ్డిలో



లండన్‌లో మృణాళినీ సరాబాయ్:— ప్రఖ్యాత భారత నర్తకి, రాజ్యాంగ పరిషత్తు సభ్యురాలు శ్రీమతి అమ్ముస్వామినాథన్ కుమార్తె శ్రీమతి మృణాళిని యిటీవల లండన్ పోయినప్పుడు మన హైకమీషనర్ శ్రీ వి. కె. కృష్ణమీనన్ అతిథిగా వుండినారు. ఈచిత్రంలో ఎడమనుండి ఏడమకు వరుసగా కృష్ణమీనన్, మృణాళిని, నోయెల్ బేకర్ గారలు కలరు.

## రాయల్ ధాతుపుష్టి మాత్రలు

అకాలములో సంభవించు ముసలితనమును తొలగించి యౌవన మొసంగుటలో శ్రేష్ఠమైనవి. వారమురోజులకే వీర్యవృద్ధి చేకూర్చగలవు.

★

ఔషధము గుణములు

గుండెకు బలమునిచ్చి జ్ఞాపకశక్తి వృద్ధిచేయును. అతిరోగ్లమును తొలగించి మూత్రమును గట్టిపరచి, నరములకు మంచి పటుత్వమునిచ్చును. లింగము పోటుగుంచుట, స్వప్నస్ఖలనము, సంభోగానంతరం బడలికను పోగొట్టును.

14 మాత్రల సీసా వెల రు 2—8—0

శ్రీ కృష్ణా ఫార్మసీ, విజయా సినిమాకు ఉత్తరంవైపు, గ్రంథకర్త — నెల్లూరు. } మహమ్మద్ అబ్దుల్ రజాక్ ఎహిత్రీ. 21/136. బంగారుపేట — నెల్లూరు.

## లోకాభిరామాయణం
[1 వ పేజీ కొనసాగింపు]

హిందూకోడ్ బిల్లుకు తన సమ్మతిలేదని, బాబూ రాజేంద్రప్రసాద్ చెన్నపట్నంలో ఏప్రిల్ 30 వ జరిగిన మహిళామండలిసభలో, ప్రసంగించి ప్రకటించారు. మాకీ కాంగ్రెసు అధ్యక్షుని అభిప్రాయానికి మూడు కారణములు చెప్పబడినవి.

ఒకటి: అందరూ అనగా అధికారంతా అంగీకరించుటకు ఇంకా రాలేదు. రెండు: దీనిని ముగ్గా సంస్కరించవలసినదని గాంధీజీ ప్రబోధించినారు. మూడు: అసెంబ్లీ రాజ్యాంగ పరిషత్తు ఇటువంటి చట్టం చేయడానికి ప్రజల అనుమతిలేదు.

ఆ కారణాలకు మా సమాధానం: ఒకటి. అందరూ అంగీకరించుటకుపోతే ఈబిల్లు అవసరమేలేదు. రెండు. మనచేతిస్తే, క్రమంగా మనం సంస్కరించండిలే, గాంధీజీ బద్ధుడు. మూడు. ప్రస్తుతం శాసనసభ మూలేనా రాజ్యాంగ పరిషత్తు శాసించే ఇతరవిషయాల కన్నిటికీ ప్రజల అనుమతి వున్నదని శ్రీ రాజేంద్రబాబు భావిస్తే, ఇందుకూ అట్టి అనుమతి వున్నదని మాభావం.

ప్రథమ తప్పిదం ఈ విషయంలో చేసింది కాంగ్రెసు మహాసంస్థ: ప్రజలందరికీ దాని ఔన్నత్యం తెలియకముందే, స్వరాజ్యమును తెచ్చి ప్రజలకు కట్టబెట్టింది!

రెండవ తప్పిదంకూడా చేసింది ఆ సంస్థే. సరిగా ప్రజల ఎన్నికద్వారా రాజ్యాంగపరిషత్తును ఏర్పాటుచేయించక, పాదాపిడిగా పరోక్షంగా వారి ప్రతినిధులకు ప్రతినిధులను ఎన్నికచేయించి పరిషత్తును కూడబెట్టారు. రాజేంద్రబాబే ఆ పరిషత్తుకు అధినేత. అందుకు ఆక్షేపణలేదా?

దేశాన్ని, సంఘాన్ని ముందుకు నడిపించడం నాయకుల కర్తవ్యంగాని 'కానివాని నూతనవి కానివాడు సమస్త వస్తువుల్ కావనిఖంగి' పెద్దలు పల్కడం భావ్యంగాదు.

• • •

సింహళ దేశాలను ఉద్ధరించడానికి వారి శ్రమకు తగిన ప్రతిఫలాన్ని కల్పించవలెను. పడమటి మనిషి శ్రమకు వచ్చే ప్రతిఫలంలో 20 పాళ్లలో ఒక పాలుమాత్రం తూర్పున వస్తుంది. ఇండోనీషియా వంటి దేశాలలో గల సంపదను పరిశ్రమ పద్ధతులలో మనం పాశ్చాత్యఖండ ప్రయోజనానికి వినియోగించుకోగల్గితే, ఓడలు బండ్లు బండ్లు ఓడలు కాగలవు.

పాశ్చాత్యఖండ సముద్ధరణ ఇతిమిత్త మనం ఆలోచించవలసిన విషయం. ఇందుకై ఏకకాలంలో ఏమున్నది, దాని సంస్కృతి, వాగరికత, ఇతర విశిష్ట లక్షణాలు ఎట్టివో తెలుసుకోవలసిన అవసరం వున్నది.

ఇండోనీషియా (రచయిత: శ్రీ పేసిక కామేశ్వరరావుగారు, దేశ పరిమరం, వెల రూపాయి) గ్రంథం అట్టి అవసరమును తీర్చగలదు. ప్రతి భారతీయుడు చదివి తెలుసుకోవలసిన విషయములు పుస్తకంనిండా వున్నవి. రచయిత చాలా శ్రమపడి అనేక విషయము సేకరించి పాఠకులకి అమిత సౌలభ్యమును చేకూర్చినారు. ఇట్టిదృష్టి ఇతిమాత్ర ఇతోధికంగా తెలుగులో జరుగుతుండవ కూడా ఆశిస్తున్నాము.

బర్మా, సైనాలను గూర్చి ఇట్టి పరిచయగ్రంథములు శిఘ్రావశ్యకం.

## వార్తాలహరి

పశ్చిమ బెంగాలు లెజిస్లేటివ్ అసెంబ్లీ ఉప ఎన్నికలో సోషలిస్టు రిపబ్లికన్ పార్టీ తరఫున శ్రీ శరత్ చంద్రబోసు పోటీ చేస్తారట.

* * *

ప్రస్తుతమున్న పశ్చిమ బెంగాలు రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గాన్ని తొలగించి క్రొత్తఎన్నికలు జరుపవలసినదిగా 170 మంది సభ్యులు ఒక మహజరును కార్యదర్శికి అందజేసారు.

* * *

ఇండియానుంచి 30 కోట్ల పౌనులు, పాకిస్థాను నుంచి 3 కోట్ల పౌనులు తేయాకు యీ సంవత్సరము దిగుమతి చేసుకోడానికి బ్రిటిషు ప్రభుత్వం యీ రెండు ప్రభుత్వములతో ఒడంబడిక చేసుకొన్నట్లు తెలియుచున్నది.

• • •

శ్రీశ్యామప్రసాద్ ముఖర్జి (యిండియా ప్రభుత్వ మంత్రి) ఆయన సోదరులు తమ తండ్రి సర్ ఖశు తోష్ ముఖర్జిగారి సుమారు 70000 పుస్తకములున్న స్వంత గ్రంథాలయమును కలకత్తా యూనివర్సిటీకి బహూకరించ నిశ్చయించినారు.

• • •

అమెరికా ప్రభుత్వం ప్రస్తుతం సెకండుకు 1400 పౌనులు ఖర్చుచేయుచున్నదట. గత శతాబ్దంలోకి 1100 రెట్లు ఖర్చు చేస్తూవున్నదట.

* * *

విశాఖపట్నం జిల్లాలో గంటాడ గ్రామంలో ఒక మొఖాసదారు అయిదుగురు రైతుల పైకిపాకులు చేర్చినందున ముగ్గురు మరణించినారు. ఇద్దరికి స్వల్పగాయాలు తగిలినవి.

• • •

యు. పి. తూర్పు ప్రాంతములలో పాములు వందలు వేలకొలది మరణించుచున్నవి. బళ్ళియా సమీప గ్రామములలో యీ విధంగా యింతవరకు 10 వేలు అయినా చనిపోయినవని తెలియుచున్నది.

• • •

డా॥ సుబ్బరాయన్ యింటివద్ద అల్లరి చేసిన రాజగోండను అమ్మవారికి 1 నెల కఠినశిక్ష రూ. 50-0-0లు జరిమానా విధింపబడెను అది చెల్లించని పక్షమునమరొక వారంరోజుల శిక్షవిధింపబడెను.

• • •

మద్రాసు పెండితముమండి 13 యేండ్ల బాలికను అపహరించుకొనిపోయి విజయవాడ సమీప గ్రామములో ఆబాలికను విక్రయించిన నేరమునకై పోలీసులు ఆర్. వైద్యనాథ అయ్యరు అనువానిని అరెస్టు చేసిరి.

• • •

శ్రీమతి హంసమెహతా (మాజీ అఖిల భారత మహిళా సంఘాధ్యక్షురాలు డాక్టరు జీవరాజ మెహతాగారి భార్య) బరోడా విశ్వవిద్యాలయమునకు వైస్ ఛాన్సలర్ గా నియమింపబడినది.

• • •

శ్రీ అడవి బాపిరాజుగారికి భీమవరంలో ఈ నెల 12 వ తేదీన కనకాభిషేకం చేస్తారు.

• • •

మద్రాసు మాజీ మేయరు శ్రీ టి. సుందరరావు నాయుడుగారు గుండెజబ్బువలన 7 వ తేదీనచనిపోయినారు.

• • •

అఖిల మలయా ట్రేడ్ యూనియన్ను ఫెడరేషను మాజీ అధ్యక్షుడు శ్రీ యస్. ఎ. గణపతిని నేటివుదయం కౌలాలంపూరులో వురితీశారు. మలయాలో రక్షణచట్టాలక్రింద వురిశిక్ష విధించబడిన ప్రొఖ్యాత వ్యక్తులలో ఈయన. ఏ సంవత్సరముల వయస్సు గలవాడు. ఈ యువకుని వద్ద రివాల్వరు మందుగుండు సామాను వున్నదని నేరం.

## గ్రంథ సమీక్ష
### ఇండోనీషియా సమస్య

ఇండియా సమస్య తర్వాత ప్రపంచంలో ప్రాముఖ్యత ఇండోనీషియా సమస్య కెక్కువైనది. ఇండియా సమస్య తీరినది. ఇండోనీషియా సమస్య పరిష్కారం అయ్యేనా చివరు ఇప్పుడే కాన వస్తున్నవి. [illegible]

ఇండోనీషియా ఖనిజ మూల సంపదలలోను ప్రసిద్ధం. పాశ్చాత్యఖండం లాగ శరీరము రైన ప్ర జా


నెల్లూరు మణిటాకీసులో
14-5-49 నుండి
పదవ వారం
పంచరంగులతో ★
కన్నులకు విందుగా లవు

శోభనాచలవారి
కీలుగుఱ్ఱం
అంజలీదేవి ★ నాగేశ్వరరావు
★ ★ ★ మళ్లీవచ్చి చూడండి ★ ★ ★


Printer Publisher & Managing Editor N. V. Rama Naidu ZaminRyot Power Press 170 Thipparajuvari St., Nellore